
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ మంగళవారం 27-10- 2026 సంపుటి : 6 సంచిక : 252 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

ఏపీలో డీజీపీ, ఐజీపీల సమావేశం..



- డిసెంబరు 4 నుంచి 6 వరకు తిరుపతిలో ఉన్నతస్థాయి పోలీస్ సదస్సు
- సమావేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు
- IISER వేదికగా డీజీపీలు, ఐజీపీల జాతీయ స్థాయి సమావేశం
- ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏపీ సచివాలయంలో ఉన్నతాధికారుల సమీక్ష
- ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని సీఎస్ సాయిప్రసాద్ ఆదేశాలు

మిగతా 2లో

అర్నబ్' తీవ్ర తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దు.
- రైతులు పంటల సంరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి
- పంటల కంటే ప్రాణరక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



2లో

అధ్యయనం కోసం ఇరు రాష్ట్రాల అధికారులతో కమిటీ

రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం లేకుంటేనే తమ్మిడిహట్టి ఎత్తు పెంపుపై పునఃపరిశీలన

అధ్యయనం కోసం సెక్రటరీల స్థాయిలో కమిటీ ఏర్పాటు
తమ్మిడిహట్టి బరాజ్ ఎత్తు పెంపుపై మహారాష్ట్ర పునఃపరిశీలన
రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం లేకుంటేనే అంగీకారం
152 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మించాలన్న తెలంగాణ ప్రతిపాదన
ముంపు ప్రభావాలపై స్వతంత్ర అధ్యయనం తప్పనిసరి
వన్యప్రాణుల అభయారణ్యం, భూసేకరణపై ప్రత్యేక పరిశీలన
6. ఇరు రాష్ట్రాల అధికారులతో ఉమ్మడి కమిటీ ఏర్పాటు
అవసరమైతే నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటాం
నీటి కేటాయింపులు, అనుమతులపై సీడబ్ల్యూసీ పరిధిలో నిర్ణయం
తెలంగాణకు సహకరిస్తాం.. మహారాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యం
ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సుకు ఫడణవీస్‌కు ఆహ్వానం
నష్టం లేకుంటేనే 152 మీటర్ల ఎత్తుకు అంగీకారం

- తమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మాణంతో వాటిల్లే ముంపుపై స్వతంత్రంగా మళ్లీ అధ్యయనం చేయాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ తేల్చిచెప్పారు. తమ రాష్ట్రానికీ, ప్రజలకు ఎలాంటి నష్టం లేకుంటేనే బరాజ్ ఎత్తు 148 మీటర్ల ఒప్పందాన్ని పునఃపరిశీలిస్తామని స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బృందం మహారాష్ట్రకు వెళ్లిన విషయం తెలిసిందే.



హైదరాబాద్, అక్టోబర్ 26**అభ్యుదయం**
తమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా మహారాష్ట్ర సీఎం, అధికారులకు వివరించారు. తమ్మిడిహట్టి వద్ద 148 మీటర్ల ఎత్తుతో కాకుండా 152 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. తద్వారా గోదావరిలో తెలంగాణ తన వాటా నీటిని పూర్తిగా వాడుకొనేందుకు వీలవుతుందని తెలిపారు. ముంపు తోపాటు పర్యావరణ ప్రభావాలకు సంబంధించి పరిహారం ఎంతయినా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని మహారాష్ట్రకు

మిగతా 2లో

కరువు అంటూనే మూసీ సుందరీకరణకు వేల కోట్లా?

- గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదు
- ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరాటానికి అండగా ఉంటాం
- కాంగ్రెస్ హామీల అమలుపై అసెంబ్లీలో నిలదీస్తాం

- రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదు
- రైతులను వరి వేయొద్దంటూ సుద్దులు చెప్తారా?
- రేవంత్ సర్కార్ అన్ని వర్గాలనూ మోసం చేసింది
- కాంగ్రెస్ హామీల అమలుపై అసెంబ్లీలో నిలదీస్తాం
- రెండేండ్లలో రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?
- కాళేశ్వరాన్ని బదనాం చేస్తూ నీటిని ఎత్తిపోయడం లేదు
- కరువు అంటూనే మూసీ సుందరీకరణకు వేల కోట్లా?
- మరో ఏడాదిన్నర ఓపిక పట్టండి.. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారు
- రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా



రాజన్న సిరిసిల్ల, **అభ్యుదయం** గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయకుండా రాష్ట్రంపైకి కరువును తెచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు వరి వేయవద్దంటూ రైతులకు సుద్దులు చెప్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇవాళ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయలేదని, అన్ని వర్గాలనూ మోసం చేసిండని దుయ్యబట్టారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేస్తు న్న పోరాటానికి అండగా ఉంటామని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం

- మిగతా 2లో పేజీలో

IIIT జంక్షన్ వద్ద మరో మూడు నెలలు ట్రాఫిక్ ఆంక్షలు



- ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనులతో వాహనదారులకు ఇబ్బందులు
- ఐఐటీ గేట్ నంబర్-1 నుంచి గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ వరకు రహదారి మూసివేత
- వాహనాలకు ఆంక్షలు
- గచ్చిబౌలి జంక్షన్ నుంచి ఇంటిరానగర్ మీదుగా వెళ్లాలని సూచన
- లింగంపల్లి నుంచి ఐఐటీ వెళ్లే వాహనాలకు దారి మళ్లింపు
- ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని పోలీసుల సూచన

హైదరాబాద్, **అభ్యుదయం**
సైబరాబాద్ IIIT జంక్షన్ వద్ద ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనుల నేపథ్యంలో ఆంక్షలు పొడిగించినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మరో 3 నెలల పాటు ఈ ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రేపు (మంగళవారం) నుంచి ఐఐటీ గేట్ నంబర్- 1 నుంచి గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు రహదారిని మూసివేస్తున్నట్లు వెల్లడించారు. రాడిసన్ హోటల్ నుంచి IIIT జంక్షన్

మిగతా 2లో

ఇది కాలం తెచ్చిన కరువు కాదు..
కాంగ్రెస్ తెచ్చిన కరువు



- గ్రావిటీతో నీళ్లు వస్తాయని నిరూపిస్తే రాజీనామా చేస్తా
- లేకపోతే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేస్తారా?
- తమ్మిడిహట్టి--ఎల్లంపల్లి నీటి తరలింపుపై డీపీఆర్ బయటపెట్టాలి
- గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయంటూ ప్రభుత్వం అబద్ధాలు చెప్తున్నది
- ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు
- అందుబాటులో ఉన్న నీటిని ఎత్తిపోయి రైతులను ఆదుకోవాలి
- కృష్ణా, గోదావరి నీటిని కిందికి ఎందుకు వదిలేశారు?

- గ్రావిటీతో నీళ్లు వస్తాయని నిరూపిస్తే రాజీనామా చేస్తా
- డీపీఆర్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్
- కృష్ణా, గోదావరి నీటిని కిందికి ఎందుకు వదిలేశారు?

రాజన్న సిరిసిల్ల, **అభ్యుదయం** గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయకుండా రాష్ట్రంపైకి కరువును తెచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు వరి వేయవద్దంటూ రైతులకు సుద్దులు చెప్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఇవాళ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయలేదని, అన్ని వర్గాలనూ మోసం చేసిండని దుయ్యబట్టారు.



మంత్రి కందుల దుర్గేష్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం

- ఎక్సలెన్స్ ఇన్ టూరిజం లీడర్‌షిప్ అవార్డు
- ఎక్సలెన్స్ ఇన్ టూరిజం లీడర్‌షిప్ అవార్డు
- ఆంధ్రప్రదేశ్‌కు అవార్డ్ ఆఫ్ మెరిట్ పురస్కారం
- పర్యాటక రంగంలో వినూత్న సంస్కరణలకు గుర్తింపు
- ఏపీ పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం
- కలకత్తాలో 69వ ఇండియన్ ట్రావెల్ కాంగ్రెస్ సదస్సులో అవార్డుల ప్రదానం

2లో

అధ్యయనం కోసం ఇరు రాష్ట్రాల అధికారులతో కమిటీ

రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి బరాజ్ ఎత్తు పెంపుపై తెలంగాణ చేసిన అభ్యర్థనలు, ప్రస్తావించిన అంశాలను తాము స్వతంత్రంగా అధ్యయనం చేసిన అనంతరమే పరిశీలిస్తామని మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రాధాన్యతనిస్తూనే, తెలంగాణకు సహకరించే విషయంలో నిర్మాణాత్మక దృక్పథంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. బరాజ్ ఎత్తు పెంపు వల్ల మహారాష్ట్ర ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా ఉంటేనే ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టంచేశారు.

ప్రస్తుతం మారిన ప్రాజెక్టు లొకేషన్ వల్ల అంచనా వేసిన దానికంటే ముంపు ఎకువగా ఉంటుందని, కాబట్టి ప్రతిపాదనలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. సంబంధిత వన్యప్రాణుల అభయారణ్యం పరిధిలోకి వచ్చే అంశాలు, నదీ గర్భం వెలుపల ఎంత భూమి అవసరమవుతుందనే అంశాలనూ స్వతంత్రంగానే అధ్యయనం చేస్తామని ఫడణవీస్ తెలిపారు. మహారాష్ట్ర అంచనాల్లో ఏవైనా లోపాలు, సందేహాలున్నాయని భావిస్తే, ఇరు రాష్ట్రాల అధికారులు వాటిపై చర్చిస్తారని, అవసరమైతే నిపుణుల అభిప్రాయాలను తీసుకుంటామని ఫడణవీస్ ప్రతిపాదించారు.

నీటి కేటాయింపులు, చట్టబద్ధమైన అనుమతుల అంశాలు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) పరిధిలోకి వస్తాయని, ఆ సంఘం మహారాష్ట్ర అభిప్రాయాన్ని కోరినప్పుడు, వాస్తవాల ఆధారంగా తమ వైఖరిని తెలియజేస్తామని తెలంగాణకు తేల్చిచెప్పారు. ఆయా అంశాలపై అధ్యయనం చేసేందుకు, రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ కార్యదర్శులతో కూడిన ఒక ఉమ్మడి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఇన్వెస్ట్ తెలంగాణ సదస్సుకు ఆహ్వానం

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. అందుకు ఫడణవీస్ సానుకూలంగా స్పందించారు. చర్చల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, మాజీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సాగునీటి పారుదల శాఖ ప్రభుత్వ సలహాదారు ఆదిత్యానాథ్ దాస్, సెక్రటరీ శ్రీధర్, ఈఎన్సీ, జాయింట్ సెక్రటరీలు, అంతర్రాష్ట్ర జల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం అసెంబ్లీలో నిలదీస్తామని భరోసా ఇచ్చారు. సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ సోమవారం పర్యటించారు. మొదట గంభీరావుపేట మండలం లింగన్నపేటలో శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. తర్వాత సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్‌లో అంబా భవానీ మండపంలో పూజలు చేశారు. అనంతరం సిరిసిల్లలోని జిల్లా ప్రభుత్వ దవాఖానలో రూ.30 లక్షల విలువైన అత్యవసర వైద్య సేవల పరికరాలను ప్రారంభించారు.

అనంతరం తెలంగాణ భవన్‌లో కుమ్రం భీం వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కలిశారు. తాము 14 రోజులుగా నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడం లేదని గోడు వెళ్లబోసుకున్నారు. ఉద్యోగుల పోరాటానికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఇది మూర్ఖపు ప్రభుత్వమని, మీకిచ్చిన హామీలు అమలు చేస్తాడని నమ్మకం లేదన్నారు. మరో ఏడాదిన్నర ఓపిక పడితే మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, అప్పటి వరకు ఓపిక పట్టాలని కోరారు.

రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మోసం చేసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఉద్యోగులకు ఆరు నెలల్లో పీఆర్సీ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని, మూడేండ్లలో ఏడు డీఏలు బాకీ ఉన్నాడని మండిపడ్డారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పీఆర్సీలు అందించారని గుర్తుచేశారు.

ప్రస్తుతం గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందికి కృష్ణకు గోదావరి నీళ్లు వదిలిపెట్టి ఇప్పుడు కరువు అంటూ కథలు చెప్తున్నాడని విమర్శించారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ కట్టిందే నీళ్ల కోసమని, దానిని మూడేండ్లుగా బదనాం చేసి నీళ్లు ఎత్తిపోయడం లేదని అన్నారు. కావాల్సిన అవసరాలను అడగకుండా తెలుసుకొని అమలు చేస్తుందని చెప్పారు.

IIIT జంక్షన్ వద్ద మరో మూడు నెలలు ట్రాఫిక్ ఆంక్షలు

వెళ్లే వాహనాలు DL గేట్ నంబర్- 1 దాటి వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పుకొచ్చారు.వాహనదారులు గచ్చిబౌలి జంక్షన్ నుంచి కుడివైపు తిరిగి ఇందిరానగర్ మీదుగా ××× జంక్షన్‌కు అనుమతి ఇస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. లింగంపల్లి నుంచి ఖాళీ వైపు వెళ్లే వాహనాలను గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద మళ్లిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ప్రత్యామ్నాయంగా జంక్షన్ – గచ్చిబౌలి జంక్షన్ – రాడిసన్ జంక్షన్ మీదుగా ఖాళీ చేరుకోవచ్చని సూచించారు. ఎజూ ఉద్యోగులు తమ నాన్‌గేట్ ద్వారా యథావిధిగా రాకపోకలు సాగించవచ్చని పేర్కొన్నారు. ప్రయాణికులు ముందస్తుగా తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

బాసర ట్రిపుల్ ఐటీకి నీటి కరువు..

ముథోల్, అక్టోబర్ 25 : నిర్మల్ జిల్లా బాసరలోని ట్రిపుల్ ఐటీకి నీటి దెబ్బ తగిలింది. రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్‌జీయూకేటీ)లో తాగునీటి సమ స్య తలెత్తడంతో యాజమాన్యం ఇటీవల దస రా సెలవులను పొడిగించింది. తాజాగా ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు 2026-27 సెమిస్టర్-1కు సం బంధించి ఆన్‌లైన్, బ్లెండెడ్, హైబ్రిడ్ మోడ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది.

నూతన షెడ్యూల్‌ను అనుసరించి సోమవారం నుంచి పీయూసీ-1 మొదలు ఈ-4 వరకు ఆన్‌లైన్ తరగతులు ప్రారంభంకాను న్నాయి. నవంబర్ 17 వరకు ఆన్‌లైన్‌లోనే సిలబస్ పూర్తి చేయాలని నిర్ణయించింది. క్యాంపస్‌కు విద్యార్థులు తిరిగి వచ్చే తేదీలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా తీసుకున్న నిర్ణయానికి సహకరించాలని కోరింది.

సైబర్ 'సెక్యూరిటీ' ఏది?..

హైదరాబాద్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ కీలక వెబ్‌సైట్లు, వాటి సర్వర్లకు భద్రత లేకుండా పోయింది. వాటిపై యథేచ్ఛగా సైబర్ దాడులు జరుగుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్, హైకోర్టు వెబ్‌సైట్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో 'ఎక్స్' ఖాతాపై దాడులు జరిగాయి. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున అనుమతులు ఇచ్చే అత్యంత కీలకమైన ఈ వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు.దాని సర్వర్, డాటాబేస్, ఇతర ఫైళ్లను వారి స్వాధీనంలోకి తీసుకొని ఎన్‌క్రిప్ట్ చేశారు. తద్వారా మన సైబర్ సెక్యూరిటీ వ్యవస్థకు పెద్ద సవాల్ విసిరారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడటం లేదు. నిత్యం ప్రతిపక్షాలపై బురదజల్లే రాజకీయాల్లో ప్రభుత్వం నిమగ్నం అవడంతో సైబర్ దాడులకు తెలంగాణ అడ్డాగా మారింది. తద్వారా రాష్ట్రం నుంచి సైబర్ నేరగాళ్లు రోజుకు రూ.5 కోట్ల మేర కొల్లగొడుతున్నా కాంగ్రెస్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. డాటాను దొంగిలిస్తు న్నారు. ఆ సమాచారాన్ని డార్క్‌వెబ్‌లో అమ్మకానికి పెట్టి సొమ్ము చేసుకుం టున్నారు.

అసలేం జరిగిందంటే..

సైబర్ దాడితో టీజీ-ఐపాస్ పోర్టల్ నిర్వహణకు సంబంధించిన అప్లికేషన్, డేటాబేస్ వ్యవస్థలు స్తంభించిపోయాయి. ఆ పోర్టల్‌లోని డాటా, ఇతర ఫైళ్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎన్‌క్రిప్ట్ చేశారు. నుంచి 'కు మెయిల్ చేయాలని స్పష్టం చేశారు. దీంతో ఈ నెల 22 రాత్రి 11.36 గంటల సమయంలో టీజీ-ఐపాస్ అప్లికేషన్ అందుబాటులో లేకుండా పోయింది.

కరువు అంటూనే మూసీ సుందరీకరణకు వేల కోట్లా?

అసెంబ్లీలో నిలదీస్తామని భరోసా ఇచ్చారు. సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ సోమవారం పర్యటించారు. మొదట గంభీరావుపేట మండలం లింగన్నపేటలో శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. తర్వాత సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్‌లో అంబా భవానీ మండపంలో పూజలు చేశారు. అనంతరం సిరిసిల్లలోని జిల్లా ప్రభుత్వ దవాఖానలో రూ.30 లక్షల విలువైన అత్యవసర వైద్య సేవల పరికరాలను ప్రారంభించారు.అనంతరం తెలంగాణ భవన్‌లో కుమ్రం భీం వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కలిశారు. తాము 14 రోజులుగా నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడం లేదని గోడు వెళ్లబోసుకున్నారు. ఉద్యోగుల పోరాటానికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఇది మూర్ఖపు ప్రభుత్వమని, మీకిచ్చిన హామీలు అమలు చేస్తాడని నమ్మకం లేదన్నారు. మరో ఏడాదిన్నర ఓపిక పడితే మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, అప్పటి వరకు ఓపిక పట్టాలని కోరారు.

రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే

అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మోసం చేసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఉద్యోగులకు ఆరు నెలల్లో పీఆర్సీ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని, మూడేండ్లలో ఏడు డీఏలు బాకీ ఉన్నాడని మండిపడ్డారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పీఆర్సీలు అందించారని గుర్తుచేశారు.ప్రస్తుతం గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందికి కృష్ణకు గోదావరి నీళ్లు వదిలిపెట్టి ఇప్పుడు కరువు అంటూ కథలు చెప్తున్నాడని విమర్శించారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ కట్టిందే నీళ్ల కోసమని, దానిని మూడేండ్లుగా బదనాం చేసి నీళ్లు ఎత్తిపోయడం లేదని అన్నారు. రాబోయే ప్రభుత్వం అన్ని వర్గాలకు, ఉద్యోగులకు కావాల్సిన అవసరాలను అడగకుండా తెలుసుకొని అమలు చేస్తుందని చెప్పారు. ఒక్క సంవత్సరం ఓపిక పట్టాలని, ప్రజలకు మంచి రోజులు వస్తాయని ధీమా వ్యక్తంచేశారు.

ఇది మూర్ఖపు ప్రభుత్వంప్రస్తుతం రాష్ట్రంలో కరువు ఉన్నదని ముఖ్యమంత్రే చెప్తున్నారని, మళ్లీ మూసీ సుందరీకరణ అంటూ సోకులు పడడానికి వేల కోట్ల రూపాయలకు టెండర్లు పిలుస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. గతంలో రోమ్ నగరం తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించిన చందంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు.

అర్నబ్' తీవ్ర తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

అమరావతి, బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నబ్' తుఫాను తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు, రైతులు, మత్స్యకారులు, పశుపోషకులు, పౌల్ట్రీ రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పశ్చిమ మధ్య ప్రాంతంలో కొనసాగిన తీవ్ర వాయుగుండం తుఫానుగా మారిందన్నారు. అక్టోబర్ 26 అర్ధరాత్రికి తీవ్ర తుఫానుగా, 27న అత్యంత తీవ్ర తుఫానుగా బలపడి, 28వ తేదీ ఉదయం బాపట్ల--విశాఖపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్--యానాం తీరాన్ని దాటే అవకాశముందన్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115--125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, గరిష్ఠంగా 140 కిలోమీటర్లకు చేరవచ్చని హెచ్చరించారు. అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదమున్నందున అధికారులు జారీచేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. తుఫాను ప్రభావంతో పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, మినుము, పెసర, కంది తదితర పంటలను వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు కోసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తులు తడవకుండా టార్పాలిన్లతో కప్పి భద్రపరచుకోవాలన్నారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువలను శుభ్రం చేయాలని, వరి పైరుపై వర్షాల సమయంలో యూరియా, ఇతర ఎరువుల పైపూతను వాయిదా వేయాలని సూచించారు. పత్తిలో పింక్ బోల్‌వార్మ్, తామర పురుగులు, మొక్కజొన్నలో కాండం కుళ్లు, కత్తెర పురుగు, వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ, వేరు కుళ్లు, పప్పుధాన్యాల్లో కాయ తొలుచు పురుగుల ఉధృతిని వర్షాల అనంతరం పరిశీలించాలన్నారు. తడిసిన పత్తి, ధాన్యం, కాయలు, గింజలను పూర్తిగా ఆరబెట్టిన తరువాతే నిల్వ చేయాలని తెలిపారు.

మంత్రి కందుల దుర్గేష్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం

అమరావతి/కలకత్తా, ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభించింది. ప్రముఖ పర్యాటక సంస్థ 'ట్రావెల్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా కలకత్తాలోని ది బెంగాల్ స్టేట్ రూమ్ – ఐటీసీ రాయల్ బెంగాల్ వేదికగా నిర్వహించిన 69వ ఇండియన్ ట్రావెల్ కాంగ్రెస్ వార్షిక సదస్సు, ప్రదర్శనలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నందుకు గాను మంత్రి కందుల దుర్గేష్‌ను 'ఎక్సలెన్స్ ఇన్ టూరిజం లీడర్‌షిప్ అవార్డు' వరించగా, పర్యాటక రంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'అవార్డ్ ఆఫ్ మెరిట్ -- అవుట్‌స్టాండింగ్ టూరిజం స్టేట్ ఆఫ్ ఇండియా' పురస్కారం దక్కింది. ఈ రెండు ప్రతిష్టాత్మక అవార్డులను నిర్వాహకుల నుండి మంత్రి కందుల దుర్గేష్ అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ట్రావెల్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టి కలిగిన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం దినదినాభివృద్ధి చెందుతోందని చెప్పారు.

ఈ అవార్డుల రాకతో బాధ్యత మరింత పెరిగిందని, కొత్త ఉత్సాహంతో ఏపీ పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైవిధ్యభరితమైన ప్రయాణ అనుభూ తులను అందించే ఆంధ్రప్రదేశ్‌ను కొత్త కోణంలో ఆవిష్కరిం చాల్సిందిగా ట్రావెల్ రంగాన్ని మంత్రి దుర్గేష్ ఆహ్వానించారు. అదే విధంగా ఏపీ పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని, ఏపీని ప్రపంచానికి పరిచయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా 75 ఏళ్లు పూర్తిచేసుకున్న టీఏఏఐకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఏపీని భారతదేశ పర్యాటక పటంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు మంత్రి కందుల దుర్గేష్ నిరంతరం శ్రమిస్తున్నారని టీఏఏఐ ప్రతినిధులు ప్రశంసించారు.

ఏపీలో డీజీపీ, ఐజీపీల సమావేశం..

హాజరుకానున్న ప్రధాని మోదీ

అమరావతి, అక్టోబరు 26 :

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ లో డీజీపీలు, ఐజీపీల సమావేశం డిసెంబరు 4వ తేదీ నుంచి 6 తేదీ వరకు జరుగనుంది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఇందుకు సంబంధించి ఈరోజు (సోమవారం) ఏపీ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటర్ డిపార్టుమెంటల్ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమీక్షలో అధికారులకు పలు కీలక అంశాలపై సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రధాని పాల్గొనే సమావేశంలో ఎక్కడా పొరపాట్లకు ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన

ఏర్పాట్లు చేయాలని సీఎస్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

గాంధారిలో ఏటీఎం చోరీ కేసు.. రాజస్థాన్‌లో ప్రధాన నిందితుడి అరెస్ట్

కామారెడ్డి గాంధారి గ్రామంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో జరిగిన భారీ చోరీ కేసును కామారెడ్డి పోలీసులు ఛేదించారు. అంతర్రాష్ట్ర ఏటీఎం చోరీ ముఠాకు చెందిన ప్రధాన నిందితుడు రషీద్‌ను రాజస్థాన్‌లో అరెస్టు చేశారు. ఈ కేసులో రూ. 29,400 నగదు, నల్లరంగు మహీంద్రా స్కార్పియో వాహనం, రెండు మొబైల్ ఫోన్లు, గ్యాస్ కట్టింగ్ పరికరాలు, ఇనుప కత్తులు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర వెల్లడించారు.

రూ. 25.45 లక్షల నగదు చోరీ

గాంధారి గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో అక్టోబర్ 10, 11 తేదీల మధ్య అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం యంత్రాన్ని ధ్వంసం చేసి, నగదుతో ఉన్న ఐదు బాక్సులను అపహరించారు. ఈ ఘటనలో మొత్తం రూ. 25,45,900 నగదు చోరీకి గురైనట్లు బ్యాంకు ప్రతినిధి ఫిర్యాదు చేయడంతో గాంధారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

ఐదు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు

కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఐదు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, నిందితులు ప్రయాణించిన వాహనం వివరాల ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ నిందితుల కోసం గాలింపు చేపట్టారు.విచారణలో నిందితులు నల్లరంగు మహీంద్రా స్కార్పియో వాహనాన్ని ఉపయోగించి, పోలీసుల కళ్లుగప్పేందుకు వివిధ వాహనాలకు చెందిన నంబర్ ప్లేట్లను మార్చుతూ చోరీలకు పాల్పడినట్లు వెల్లడైంది. సెప్టెంబర్ 2026లో కరీంనగర్ ప్రాంతంలోని రెండు ఎస్‌బీఐ ఏటీఎంల వద్ద కూడా గ్యాస్ కట్టర్లతో చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.

రాజస్థాన్‌లో నిందితుడి అరెస్టు

గాంధారి ఏటీఎం చోరీ అనంతరం నిందితులు స్కార్పియో వాహనంలో తెలంగాణ దాటి మహారాష్ట్ర, రాజస్థాన్ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌లోని చేచాట్ పోలీసులు వాహన తనిఖీల సందర్భంగా బారికేడ్లతో వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, టైరు దెబ్బతినడంతో నిందితులు వాహనాన్ని వదిలి నగదు ఉన్న బ్యాగుతో పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ఈ క్రమంలో రాజస్థాన్‌కు చేరుకున్న కామారెడ్డి పోలీసు బృందాలు అక్టోబర్ 20న సాయంత్రం బరోడామేవ్ సమీపంలోని భరత్‌పూర్ రోడ్డుపై బస్సు కోసం వేచి ఉన్న రషీద్‌ను గుర్తించి అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై



కామారెడ్డికి తీసుకొచ్చారు.అక్టోబర్ 21న రాజస్థాన్‌లోని చేచాట్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న నల్లరంగు స్కార్పియో వాహనాన్ని గుర్తించి, అందులోని గ్యాస్ కట్టింగ్ పరికరాలు, ఇతర పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు. వాహనం వెనుక సీటు కింద దాచిన ఇనుప కత్తులు, ఇనుప రాడ్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.

పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు

అరెస్టయిన నిందితుడు రషీద్ (30) రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

రాహుల్ గాంధీ కాన్వాయ్ కి ప్రమాదం – త్రుటిలో తప్పించుకున్న నేత



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి రెప్పపాటులో పెద్ద ప్రమాదం తప్పింది.యూపీలో ఆయన ప్రయాణిస్తున్న కాన్వాయ్ లోని వాహనాలే ఒకదానిని ఒకటి ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదం నుంచి రాహుల్ గాంధీ సురక్షితంగా తప్పించుకున్నారు.అయితే ఈ ప్రమాదంలో కార్యకర్తలు, భద్రతా సిబ్బందికి గాయాలైనట్లు సమాచారం. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ఘటన చోటుచేసుకుంది.పరువునష్టం కేసు విచారణకు సంబంధించి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యేందుకు రాహుల్ గాంధీ సోమవారం ఉదయం లఖ్‌నవూ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సుల్తాన్‌పూర్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ప్రమాదం జరిగింది.కాన్వాయ్ వేగంగా వెళ్తున్న సమయంలో ఒక వాహనం అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో వెనుక ఉన్న వాహనాలు అదుపు చేసుకోలేక ఢీకొన్నాయని స్థానిక మీడియా కథనాలు తెలిపాయి. ఈ ఘటనపై అధికారులు స్పందిస్తూ, ప్రమాదం స్వల్ప స్థాయిలోనే జరిగిందని వెల్లడించారు

తిరుపతి పర్యటనలో ఉప రాష్ట్రపతి..

రేణిగుంట ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం



తిరుమల, తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ జిల్లాకి విచ్చేశారు. రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఘన స్వాగతం పలికారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ అనగాని సత్య

ప్రసాద్, డీఐజీ షిమోషి, ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సిమ్స్ డైరెక్టర్ జగదీష్, తదితరులు భారత ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం ఉప రాష్ట్రపతి తిరుమల బయల్దేరి వెళ్లారు.

కర్నూలులో టీడీపీలోకి చేరికలు

కర్నూలు, కర్నూలు నగరంలో మంత్రి టీజీ భరత్ సమక్షంలో వివిధ వార్డులకు చెందిన పలువురు నాయకులు, యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కూడా టీడీపీలో చేరిన వారిలో ఉన్నారు. నగరంలోని 29వ వార్డుకు చెందిన డిష్ రాజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరారు. అదేవిధంగా 2వ వార్డుకు చెందిన అడ్వకేట్ మోషేష్ బాబు, 19వ వార్డుకు చెందిన షేక్ నజీమా బేగం తెలుగుదేశం పార్టీలో చేరారు. 13వ వార్డుకు చెందిన పలువురు యువత కూడా టీడీపీలో చేరి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మురుగునీటి సమస్యలపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి క్షేత్రస్థాయి పర్యటన



బడంగ్ పేట్ మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్, ప్రశాంతి హిల్స్ డివిజన్ పరిధిలోని మీర్‌పేట్ లెనిన్ నగర్, ప్రశాంతి నగర్, ప్రశాంతి నగర్ ఫేజ్-2, ఎం.కె. నగర్, బి.కె. నగర్ తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో రోడ్లపైకి మురుగునీరు ప్రవహించడం, డ్రైనేజీలు పొంగిపొర్లడం, మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మురుగునీటి కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, తాగునీటి సరఫరాలో అంతరాయాలతో నిత్యావసరాలకు నీరు అందక అవస్థలు పడుతున్నామని వారు వివరించారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..

స్థానికులు తెలిపిన సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. రోడ్లపైకి మురుగునీరు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల సమస్యను పరిష్కరించాలని సూచించారు. అలాగే మంచినీటి సరఫరాలో ఉన్న ఇబ్బందులను గుర్తించి, ప్రజలకు సక్రమంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. కాలనీల్లో పారిశుధ్యం, డ్రైనేజీ, మంచినీటి వంటి మౌలిక సదుపాయాల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

హామీల అమలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



గూడూరు, గూడూరు నగర పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి విజయానికి అండగా నిలవాలని మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిములపు సతీష్ పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం గూడూరు నగర పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ చైర్మన్ అభ్యర్థి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎల్. వెంకటేశ్వర్లు సతీమణి ఎల్. పద్మావతితో పాటు పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పి.ఎన్. అస్లాం దామాం గోవర్ధన్, జెరాముడుతో కలిసి కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఆదిములపు సతీష్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 14, 15, 16, 17వ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండున్నర సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించి, గూడూరు నగర పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గూడూరులో మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రచారంలో పాల్గొన్న వైసీపీ నాయకులు, చైర్మన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థులకు ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ తమ అభిమానం చాటుకున్నారు. గూడూరు నగర పంచాయతీ అభివృద్ధికి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎల్ వెంకటేశ్వర్లు కొండిగేరి నాగరాజు, కుమార్, సత్యాలు, పట్టేలా నాగేష్, పత్తిరంగడు, లక్ష్మన్న, విజయుడు, ఎల్లా గౌడ్, ఇబ్రహీం, లాలు సలాం కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాంత్ర ఐపీఎస్ భార్య తనూజ హత్య కేసులో రెండు టీమ్‌ల హస్తం

.. సజ్జనార్ ఏమన్నారంటే..



హైదరాబాద్, అక్టోబరు 26 హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఈ ఏడాది మే 7వ తేదీన విశాంత్ర ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజా హత్య జరిగిందని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన 15 రోజుల్లో ఇద్దరిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈరోజు (సోమవారం) ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు సీపీ సజ్జనార్ వెల్లడించారు. ఈ ఘటన జరిగిన కొద్ది రోజుల్లోనే సునీల్, దిలీప్‌ను మొదటగా అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ఈ కేసులో మే 19వ తేదీన స్పెషల్ సిట్ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. సిట్ అధికారులు అనేక ప్రాంతాలకు వెళ్లి తనిఖీలు చేశారని పేర్కొన్నారు.

నేపాల్‌కు మారువేషంలో వెళ్లిన సిట్ అధికారులు..

ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల పోలీసులతో సమన్వమం చేసుకున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. నేపాల్‌లోని నిందితుల దగ్గరకు మారువేషంలో వెళ్లి సిట్ అధికారులు చాలా రిస్క్ తీసుకున్నారని చెప్పారు. ఈ కేసులో నలుగురు కీలక నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. కల్పనా 10 నెలల నుంచి విశాంత్ర ఐపీఎస్ ఇంట్లో పని చేసిందని తెలిపారు. ఆమెనే ఈ కేసులో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఐపీఎస్ భార్య హత్య కోసం బెంగుళూరు, ముంబై నుంచి ఒక టీమ్ వచ్చిందని చెప్పారు. మొత్తం ఏడుగురు నిందితులు తనూజ హత్య కేసులో పాల్గొన్నారని అన్నారు. రెండు టీములుగా విడిపోయి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని చెప్పారు. తనూజ నోట్లో గుడ్డలు కుక్కి, చేతులు కాళ్లు కట్టేశారని వెల్లడించారు. దీంతో ఊపిరి ఆడక తనూజ చనిపోయిందని.. చాలా కేసుల్లో ఈ నేపాలీలు నేరస్థులుగా ఉన్నారని ప్రస్తావించారు. కల్పనా, గణేశ్, చంద్ర బహుదూర్, గణేశ్ బహదూర్ షాహీలను ఇప్పుడు అరెస్ట్ చేశామని తెలిపారు.

నిందితులపై 5 నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్‌లు..

ఈ నిందితులపై 5 నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్‌లు పెట్టామని సీపీ సజ్జనార్ తెలిపారు. వీరిలో జీవన్ చంద్ అనే మరో నేపాలిని కూడా అరెస్ట్ చేశామని.. అతడిపై 8 కేసులు ఉన్నాయని అన్నారు. నేపాల్ వ్యక్తులు హైదరాబాద్‌కు వచ్చి ఇక్కడి అడ్రసుతో ఆధార్ కార్డులు తయారు చేసుకుంటున్నారని తెలిపారు. వీరిని పనికి పెట్టుకుంటే నేపాల్ వెబ్‌సైట్‌లో వారి వివరాలు ఉన్నాయో, లేదో పరిశీలించాలని సూచించారు. ఇదే గ్యాంగ్ బెంగుళూరు, గుర్గావ్‌లో భారీ చోరీ చేసేందుకు ప్లాన్ చేసిందని వెల్లడించారు. ఈలోపే తాము పట్టుకున్నామని తెలిపారు. నేపాలీలు తక్కువ జీతానికే పని చేయడానికి వస్తున్నారని.. వారిని పనిలో పెట్టుకోవడం సరికాదని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

డిసెంబర్ 4-6 తేదీల్లో తిరుపతిలో డీజీపీల సదస్సు

.. ప్రధాని మోదీ, అమిత్ షా హాజరు



అమరావతి: డిసెంబర్ 4 నుండి 6 వరకు తిరుపతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (××ూజు=)లో డిజిపిలు, ఐజిపిల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తదితరులు హాజరు కానున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ఇంటర్ డిపార్టుమెంటల్ కమిటీ సమావేశం నిర్వహించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఎక్కడా పొరపాట్లకు ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు

ఈ సమావేశంలో అదనపు డిజిపి మధుసూదన్ రెడ్డి, హోం శాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, కమీషనర్ సెకండరి హెల్తు చక్రధర్ బాబు, ఎస్ఐబి డిప్యూటీ డైరెక్టర్ అంబిక, ఐపిఎస్ అధికారి కాంతి రాణా తాతా తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా టిఆర్ అండ్ బీ కార్యదర్శి కె.శశిధర్, తిరుపతి కలెక్టర్ డా.వెంకటేశ్వర్, ఎస్పి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చౌటకూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం
-ధాన్యం విక్రయాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు



సంగారెడ్డి అక్టోబర్ 26:– చౌటకూర్ మండల కేంద్రంలో రైతుల సౌకర్యార్థం డీసీఎంఎస్ (జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకునేందుకు వీలుగా ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.వరి కోతలు పూర్తయిన అనంతరం రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు చేపట్టడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశం. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి నిబంధనలకు అనుగుణంగా విక్రయించుకోవచ్చు.

కొనుగోలు కేంద్రంలో ధాన్యం నాణ్యత పరిశీలన, తేమ శాతం నిర్ధారణ, తూకం, నమోదు తదితర ప్రక్రియలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాల్సి ఉంటుంది. రైతులు ధాన్యం తీసుకువచ్చే ముందు అవసరమైన పత్రాలు, కొనుగోలు కేంద్రం నిబంధనల గురించి సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా, ధాన్యం విక్రయ ప్రక్రియ సజావుగా సాగేందుకు కొనుగోలు కేంద్రం ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్కల రాం రెడ్డి,డీసీఎంఎస్ అధ్యక్షులు వంశి ,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వర్కల రమేష్, మాజీ ఉపసర్పంచ్ రామా గౌడ్, రైతులు లక్ష్మారెడ్డి,, మాణిక్య రెడ్డి, జాఫర్, మల్లప్ప, రాధా గౌడ్, వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, చక్రపాణి, గోరేమియా, ఎల్లయ్య, కృష్ణ, అభిలాష్, పేట గంగారం, అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు సిజేఐ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న పట్లోళ్ల భావన



సంగారెడ్డి అక్టోబర్ 26:-ఆందోల్ మండలంలోని నేరడి గుంట గ్రామానికి చెందిన పట్లోళ్ల మహేశ్వరి వైద్యనాథ్ (రాజు) కూతురు పట్లోళ్ల భావన ముంబైలో జరిగిన యమ్మాయిటి వరల్డ్ పీస్ యూనివర్సిటీ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సుప్రీంకోర్టు సిజేఇ ఉదయ్ ఉమేష్ లలిత్ మరియు తమిళనాడు గవర్నర్ రాజేంద్రవిశ్వనాథ్ ఆర్లేకర్, యూనివర్సిటీ ఫౌండర్ విశ్వనాథ్ కరద్ చేతుల మీదుగా బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డ్ అందుకున్నారు. ఇండియాలోనే టాప్ టు యూనివర్సిటీ అయిన యమ్మాయిటి వరల్డ్ పీస్ యూనివర్సిటీ లో పట్లోళ్ల భావన ఇంజినీరింగ్ చదువుతూ టాప్ టు ర్యాంక్ తో అవార్డ్ అందుకున్నారు.ఈసందర్భం భావన తల్లిదండ్రులు మహేశ్వరి రాజు పటేల్ విలేకరులతో మాట్లాడుతూ మా కూతురు ఈరోజు ఇండియా మొత్తంలో రెండవ ర్యాంక్ రావడం చాలా సంతోషంగా ఉందని,పిల్లలు ప్రయోజకులు అయ్యి ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవడం తోనే తల్లిదండ్రుల జీవితానికి సార్థకత ఏర్పడుతుంది అని అన్నారు.మా అమ్మ చంద్రమ్మ,నాన్న నాగిశెట్టి ఆశీస్సులు మరియు మా వెన్నంటే ఉంటూ మా మంచి కోరుతూ ఉన్న మా నేరడిగుంట గ్రామ ప్రజల ఆశీస్సులతోనే ఇంతటి ఘన కార్యాలు సాధించడానికి తోడ్పాటు కలుగుతుందని అన్నారు.నేరడిగుంట మాలి పటేల్ ఇంటికి ఇంతటి గొప్ప అవార్డ్ రావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు దేశంలోనే రెండవ ర్యాంక్ రావడం భవిష్యత్ లో ప్రపంచ వ్యాప్తంగా పేరు సంపాదించి నేరడిగుంట గ్రామానికి ప్రపంచ వ్యాప్తంగా పేరు తీసుకురావాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

రైతు హామీలను అమలు చేయకుంటే ఉద్యమం ఉధృతయ్యి

వరంగల్ రైతు డిక్లరేషన్ హామీల అమలుకు భారతీయ కిసాన్ సంఘం డిమాండ్

పుల్కల్, చౌటకూర్ మండలాల్లో రైతుల ధర్నా -- తహసీల్దార్లకు వినతిపత్రాలు



సంగారెడ్డి, అక్టోబర్ 26:
పార్టీలు వేరైనా రైతులంతా ఒక్కటేనని, రైతుల సంక్షేమం కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడుతామని భారతీయ కిసాన్ సంఘం నాయకులు స్పష్టం చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో పుల్కల్, చౌటకూర్ మండలాల్లో 'చలో మండల్ -- చలో తహసీల్దార్ కార్యాలయం' కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం పుల్కల్ తహసీల్దార్ కృష్ణ, చౌటకూర్ తహసీల్దార్ నవదీప్‌లకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రుణమాఫీకి అర్హులైన 65 లక్షల మంది రైతుల్లో కేవలం 25 లక్షల మందికే రుణమాఫీ జరిగిందని ఆరోపించారు. మిగిలిన 39.64 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ అమలు చేయాలని కోరారు.

వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం కనీసం ఎనిమిది గంటలు కూడా సరఫరా చేయడం లేదని విమర్శించారు.అన్ని పంటలకు కనీస మద్దతు ధరపై రూ.500 బోనస్ చెల్లించాలని, రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడేళ్లకు సంబంధించి ఎకరాకు రూ.45 వేల బకాయిలు చెల్లించాలని కోరారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున మూడేళ్ల బకాయిలు రూ.36 వేలు అందించాలని డిమాండ్ చేశారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉన్న రైతులందరికీ రైతుబీమా, పంటబీమా వర్తింపజేయాలని, పోడు, అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. 22ఏ నిషేధిత జాబితాలో అన్యాయంగా చేర్చిన భూములను తొలగించాలని, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పాల ఉత్పత్తులకు, నూనెగింజలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు ఎరువుల కొరత నివారించాలని, మూతపడిన చక్కెర కర్మాగారాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

మునిపల్లి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

●రైతులకు నష్టపరిహారంఎకరానికి 25,000 అందించాలి

● 18 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా ఇవ్వాలి!

●బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతరలిసాయికుమార్‌లి



సంగారెడ్డిఅక్టోబర్ 26:-మునిపల్లి మండలం పిఎస్ఆర్ గార్డెన్లో
సర్పంచులు స్థానిక నాయకులతొ కలిసి
పత్రికా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మాట్లాడుతూ
మునిపల్లి మండల పరిధిలోని రైతులు ప్రస్తుతం వ్యవసాయ సంక్షోభం ఎలినెనో ప్రభావ ఎదుర్కొంటున్నారు. మండలంలో ప్రధాన పంటలైన పత్తి, చెరుకు, మిర్చి పంటలు ప్రతికూల పరిస్థితుల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు, ఆశించిన దిగుబడులు రాక ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది.నాణ్యమైన 18 గంటల విద్యుత్ సరఫరా చేయాలి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సక్రమంగా సరఫరా కాకపోవడంతో రైతులు
తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
రోజుకు కేవలం నాలుగు నుంచి ఐదు గంటల పాటు మాత్రమే విద్యుత్ అందుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ కోతలతో పంటలకు సకాలంలో నీరు అందించలేక పోతునాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయానికి 18 గంటల నిరంతరాయ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.పంట నష్టపరిహారం కింద తక్షణమే పరిహారం ఎకరానికి 25000అందించాలి,ముఖ్యంగా మిర్చి, చెరుకు పంటలకు నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి, క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి,రబీ సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్నప్పటికీ రైతుబంధు పెట్టుబడి సాయం అందకపోవడం రైతులకు ఆర్థిక భారంగా మారుతోంది. ఇప్పటికే సాగు పెట్టుబడుల కోసం అప్పులు చేసిన రైతులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు.

మునిపల్లి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి
మండలంలోని వ్యవసాయ పరిస్థితులను ప్రభుత్వం తక్షణమే సమీక్షించి, పంటల నష్టం, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి
రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.
రైతుల కష్టాలను గుర్తించి, వారి పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా, వ్యవసాయాన్ని కొనసాగించగలిగేలా ప్రభుత్వం అండగా నిలవాలిని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నమ్ ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల తాజా మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, మాజీ ఎంపీపీ చంద్రయ్య,
మండల నాయకులు మంతూరి శశికుమార్, బండారి పాండు, సర్పంచులు ఇర్ఫాన్ పటేల్, విట్టల్,మల్లేశం,రమేష్,సంగమేశ్వర్,దయానంద్,రాజు,నాయకులు గడ్డం భాస్కర్
మాజీ సర్పంచులు
పైతర మొగులయ్య,
గోపులారం బాగయ్య,
గోపులారం బక్కన్న
గార్లపల్లి శంకరయ్య,
మేలసంఘం శ్రీనివాస్,
చీలపల్లి మౌలానా,
తుడుం దుర్గయ్య,
తదితరులు పాల్గొన్నారు

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● వేధింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి -- న్యాయమూర్తి కందుకూరి పూజలి

● వరంగల్‌లో 'సురక్షిత బచ్‌పన్ అభియాన్' ప్రారంభంలి





లివరంగల్, అక్టోబర్ 26 బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి కందుకూరి పూజ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 'సురక్షిత బచ్‌పన్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మామనూరు, ఏకశిల ఇ-టెక్నో పాఠశాలల్లో 'నా బిడ్డ--నా హక్కు' అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి కందుకూరి పూజ మాట్లాడుతూ బాలలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శారీరక, మానసిక, లైంగిక వేధింపుల నుంచి పిల్లలను రక్షించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. పోక్సో చట్టం ప్రకారం 18 ఏళ్లలోపు బాలబాలికలందరికీ రక్షణ కల్పించబడుతుందని వివరించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా పోలీసులను, న్యాయ సేవా సంస్థలను ఆశ్రయించాలని సూచించారు.బాలలపై లైంగిక వేధింపులు, ఆన్‌లైన్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అధికారులు అవగాహన కల్పించారు. ఆపద సమయంలో పోలీస్ హెల్ప్‌లైన్ 100, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. బాధిత బాలల వివరాలను చట్టప్రకారం గోప్యంగా ఉంచుతామని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.అక్టోబర్ 31 వరకు జిల్లాలోని వివిధ విద్యాసంస్థల్లో ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బాలల హక్కులకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి పాఠశాలల గోడలపై ప్రదర్శించారు.

కార్యక్రమంలో భరోసా కేంద్రం సీఐ సువర్ణ, షీ టీమ్ ఎస్సై ఆర్. రామారావు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సీఐ ఓ. రమేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. శ్రీనివాసరావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పసరగొండలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం

కాంగ్రెస్ హామీల అమలులో విఫలమైంది
-- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ





దామెర, అక్టోబర్ 26:
వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దామెర మండలం పసరగొండ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ దామెర మండల అధ్యక్షుడు గండు రామకృష్ణ (రాము) హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఏడాదిలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు సైతం పెన్షన్ ప్రయోజనాలను సకాలంలో అందించలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గజ్జి రాజు, ప్రధాన కార్యదర్శి మేడిపెల్లి కుమారస్వామి, గ్రామ పట్టభద్రుల ఇన్‌చార్జి శనిగరం సంజీవ, మండల క్లస్టర్ నాయకులు పైండ్ల శ్రీనివాస్, గజ్జి సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు జన్ను సుమన్, చెక్క సుధాకర్, అమ్మ కుమారస్వామి, మేడిపెల్లి పరమేష్, కొమ్ము రాజు, దామెర కోర్నెలు, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ వారియర్స్‌ను రోడ్డుపైకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి డిమాండ్



భూపాలపల్లి, అక్టోబర్ 26:
కోవిడ్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుపైకి నెట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆమె హాజరై బీజేపీ తరపున సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించారని ఆరోపించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడిన వైద్యులు, సిబ్బంది నేడు ఉద్యోగ భద్రత కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 17 వేల మంది ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో వారు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

ఉద్యోగులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని, రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల న్యాయపోరాటానికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని కీర్తి రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎరుకల గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్, టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్, బీజేపీ నాయకుడు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో న్యాయ చట్టాలు దోహదం

నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి హిమ బిందు





సంగారెడ్డి అక్టోబర్ 26:-నారాయణ ఖేడ్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలు అభివృద్ధి సాధించాలంటే ప్రతి ఒక్క పౌరుడికి సమన్యాయం అందేలా రాజ్యాంగం రూపొందించిన చట్టాలు దోహదపడతాయని నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి హిమ బిందు అన్నారు. సోమవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ లో న్యాయ సాధికారత సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమాజంలో వస్తున్న నూతన చట్టాల గురించి అవగాహన పెంపొందించుకుంటూ తమ హక్కులను కాపాడుకుంటూ బాధ్యతతో నిల్వాలన్నారు. మహిళల కోసం రూపొందించిన చట్టాల పట్ల విద్యార్థినిలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో సోషల్ మీడియా చాలా ప్రభావితంగా ఉందని విద్యార్థులు అవగాహన రాహిత్యంతో ప్రలోభాలకు లొంగొద్దన్నారు . విద్యార్థులచే న్యాయ సంరక్షణ కోసం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు . ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారుతీ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు జాగ్రత్తతో ఉండాలన్నారు . ఇప్పుడు వస్తున్న ఏపీకే ఫైల్ లాంటి వాటిని ఓపెన్ చేయకుండా జాగ్రత్త పడాలన్నారు . తల్లిదండ్రులను గౌరవిస్తూ విద్య పట్ల మక్కువను చూపుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భోజి రెడ్డి హెచ్ఎం మన్మధ కిషోర్ ఉపాధ్యాయులు యాదగిరి, చంద్రశేఖర్, రాజయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హోమియోపతి వైద్యులు బొమ్మ రవి, బొమ్మ భాస్కర్‌లకు ఘన సన్మానం

ఉత్తమ సేవలందించిన వైద్యులు, వివిధ శాఖల సిబ్బందికి అవార్డులు





హనుమకొండ, అక్టోబర్ 26:
వైద్య రంగంలో సేవలందిస్తున్న హోమియోపతి వైద్యులు డాక్టర్ బొమ్మ రవి, డాక్టర్ బొమ్మ భాస్కర్‌లను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఘనంగా సన్మానించారు. సోమవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని శ్రీ భద్రకాళి ఫంక్షన్ హాల్‌లో జు6ఎ ఛానల్ ఆధ్వర్యంలో జిల్లా రమేష్ బాబు నిర్వహణలో 'ఉమెన్ ఎక్స్‌క్లూజివ్ అవార్డ్స్--2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి హాజరయ్యారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వైద్యులు, ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బందిని సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా హోమియోపతి వైద్యులు బొమ్మ రవి, బొమ్మ భాస్కర్‌లను ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలెపాక ప్రసాద్‌తో పాటు పలువురు ప్రముఖులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



సంగారెడ్డి నారద అక్టోబర్ 26:- నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, సర్పంచ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నారాయణ ఖేడ్ కౌన్సిలర్ బాణపురం రాజు మాట్లాడుతూ ధర్మం, ఆదర్శం, మానవ సంబంధాల గొప్పతనాన్ని రామాయణ మహాకావ్యంగా మలిచి తరతరాలకు మార్గదర్శకంగా నిలిపిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అని, ఆయన స్మృతి సదా ఆచరణీయమని అన్నారు.
ఈరోజు ఆదికవి వాల్మీకి జయంతి సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భరత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శంకర్, కౌన్సిలర్లు రామకృష్ణ, బాణపురం రాజు, నర్సింహా, సాయిలు, సుభాష్, నారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గురునానక్ మందిర్ కమాన్ల నిర్మాణానికి జగ్గారెడ్డి భూమిపూజ

గురునానక్ మందిర్‌లో ప్రత్యేక ప్రార్థనలు -- సమస్యల పరిష్కారానికి హామీ



సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 26
సంగారెడ్డి పట్టణంలోని బ్రాహ్మణవాడలో గురునానక్ మందిర్‌కు రెండు స్వాగత కమాన్ల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మందిర్‌కు వెళ్లే ప్రధాన ప్రవేశ మార్గంలో ఒకటి, మందిర్ సమీపంలోని భవాని మందిర్ రోడ్డులో మరొక కమాన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.
అంతకుముందు గురునానక్ మందిర్‌ను సందర్శించిన జగ్గారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర్ ప్రతినిధులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
మందిర్ ప్రాంగణంలోని రావిచెట్టు కింద ఉన్న నాగదేవత ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్‌కు సూచించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహాలను యథాస్థానంలో ఉంచి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిక్కు ప్రముఖులు డాక్టర్ సర్దార్ సురేందర్ గోపి సింగ్, సర్దార్ తేజేందర్ సింగ్, సర్దార్ స్వరణ్ సింగ్, సర్దార్ సత్‌పాల్ సింగ్, డాక్టర్ సర్దార్ భరత్ సింగ్, సిక్కు గురువు గురుదేవ్ సింగ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి, సుదీప్, నరేన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి జీవితం, ఆదర్శాలు సమాజానికి స్ఫూర్తిదాయకం



సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 26:మహర్షి వాల్మీకి జీవితం, ఆదర్శాలు, ఆయన రచించిన రామా యణం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మానవాళికి ధర్మం, సత్యం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. ఆయన జీవితం మనిషిలో మార్పు సాధ్యమేనని, పట్టుదల, జ్ఞానం, నిరంతర కృషితో ఉన్నతమైన లక్ష్యాలను సాధించవచ్చని చాటిచెబుతుందన్నారు. మహర్షి వాల్మీకి బోధనలను ఆచరిస్తూ సమాజంలో సద్భావన, సమానత్వం, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీశ్, వివిధ శాఖల అధికారులు, వాల్మీకి జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ బోయ వెంకటేశం, వాల్మీకి బోయ సంఘం ప్రతినిధులు వెంకట రామయ్య, బుచ్చయ్య, సంఘమేష్, ప్రభు, బక్కప్ప, శివరాజ్, శ్రీనివాస్, అనిల్, రాములు, ఆగమయ్య, రాజు, పండరి, జ్ఞానేశ్వర్, దినేష్, టీఎన్జీవో ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నేను చచ్చిపోతా..
ఆ తర్వాత నిధులు ఇయ్యండి



కాంగ్రెస్ పార్టీలో ఎప్పటికప్పుడు ధిక్కార స్వరం వినిపించే సొంత పార్టీ ఎమ్మెల్యేలు చాలా మందే ఉన్నారని తెలిసిందే. ఎప్పుడూ ప్రభుత్వంపై తనదైన శైలిలో కౌంటర్లు వేసే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నిధుల విడుదలలో జాప్యం విషయంలో సర్కార్‌పై తనదైన శైలిలో చురకలంటించి స్థానికంగా జరిగిన ఓ సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.జడ్చర్ల నియోజకవర్గంలో 30 వేల మందితో దీక్షలకు కూర్చుంటా. చచ్చిపోయేంత వరకు కూర్చుంటా.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిధులియ్యాల్సిందే. రోడ్లు కంప్లీట్ చేయాల్సిందే. మనకు రోడ్లు ఇచ్చింది ఎవరు..? నా గురువు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఆయననే అడుగుతున్నా.. అన్నా కొబ్బరికాయకొట్టి పోయినవ్ అని ప్రశ్నించారు.
మళ్లీ భట్టి విక్రమార్క పాదయాత్రకు వస్తే జడ్చర్లలో 30-40 వేల మందితో ఆ రోజు నేను సభ చేసిన. భట్టి విక్రమార్కను కూడా అడుతుగున్నా.. నా నియోజకవర్గంలో కొందరిలా మీరు బిల్లులు ఇయ్యండి.. లేకుంటే నేను ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుని.. ఇక చచ్చిపోనన్నా చనిపోతా కానీ నిధులు మాత్రం జడ్చర్లకు ఇయ్యాల్సిందే.. ఒకవేళ అనిరుధ్ రెడ్డి చచ్చిపోతెనే జడ్చర్లకు నీళ్లు ఇస్తామంటే.. నేను అమరణ నిరాహార దీక్షలో నేను చచ్చిపోతా.. ఆ తర్వాత నిధులు ఇయ్యండి.. ఓ నాగర్‌కర్నూల్ ఆర్‌అండ్ బీ కాంట్రాక్టర్ చచ్చిపోతే కోట్ల రూపాయలు ఇచ్చారు. మరి రూ.40 కోట్లు విలువనా..? లేదా నా ప్రాణం విలువనా..? అనేది మా ప్రభుత్వం నిర్ణయించుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్‌లో సొంత పార్టీ ఎమ్మెల్యేల పరిస్థితి ఎలా ఉందో అనిరుధ్ రెడ్డి కామెంట్స్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.

ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు కరువు తెచ్చిందే కాంగ్రెస్ : హరీశ్ రావు ఝతీఅంష్ఠ ఝశీ । ఎల్ నినో పేరిట ప్రజలను భయపెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏం లేదని హరీశ్ రావు మండిపడ్డారు. దేవాదులలో సమ్మక్క బ్యారేజ్ నుంచి మీరు నీళ్లు ఎందుకు ఎత్తలేదని బీఆర్ఎస్ పార్టీ పక్షాన మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు కరువు తెచ్చిందే కాంగ్రెస్ : హరీశ్ రావు



ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు కరువు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. 100 రోజులు 24 గంటలు నిరాటంకంగా పట్టిసీమ మోటార్ల ద్వారా నీళ్లెత్తిరు.. గోదావరి, కృష్ణా డెల్టాలను కాపాడుకున్నరు.. అని పత్రికల్లో చదివాం.చంద్రబాబు నాయుడు 100 రోజులు పట్టిసీమ ద్వారా నీళ్లు ఎత్తి ఏపీకి కరువు లేకుండా చేశారు. మరి అదే గోదావరి నదిమీద పట్టిసీమ పైభాగంలో సమ్మక్క బ్యారేజ్ కట్టి, దేవాదుల ఫేజ్ 3 కూడా పూర్తి చేసి మీ చేతిలో పెట్టారు. మరి మీరు ఎన్ని రోజులు మోటార్లు నడిపారు. ఎన్ని గంటలు మోటార్లు నడిపారు.. ఎన్ని నీళ్లు ఎత్తారో ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మనం ఒడిసిపడితే కిందికి పట్టిసీమకు, ఆంధ్రాకు నీళ్లు పోనే పోవు కదా..మీరుఎత్తుకున్నంక మిగిలితేనే కిందికి పోవాలే. మరి 100 రోజులు 24 గంటలు పట్టిసీమ మోటార్లు నడిపి ఆంధ్రప్రదేశ్ నీళ్లు ఎత్తింది ఎట్లా.. ?దేవాదులలో సమ్మక్క బ్యారేజ్ నుంచి మీరు నీళ్లు ఎందుకు ఎత్తలేదని బీఆర్ఎస్ పార్టీ పక్షాన మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎల్ నినో పేరిట ప్రజలను భయపెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏం లేదని హరీశ్ రావు మండిపడ్డారు.

లక్ష్మీపురంలో గ్రామ మహిళా సంఘ భవనం ప్రారంభం

బూర్గంపహాడ్, అక్టోబర్ 26 : బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో వెన్నెల జ్యోతి గ్రామ మహిళా సంఘ భవనాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించడం, మహిళలు ఒకేచోట సమావేశమై తమ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకోవడానికి ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, సర్పంచ్ బాదం వెంకటేశ్వరెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సమాఖ్య నాయకురాళ్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తాసీల్దార్ కేఆర్కే ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని రేషన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ గుండె వెంకన్న, కాంగ్రెస్ నాయకులు భజన సతీష్, ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


రెండు కొత్త వందేభారత్ స్లీపర్ రైళ్లు..

రూటు, టైమింగ్ వివరాలు ఇవే



న్యూఢిల్లీ: రెండు వందేభారత్ స్లీపర్ రైళు ్లవచ్చేస్తున్నాయి. ముంబై నుంచి బెంగుళూరు, వారణాసి నుంచి ఢిల్లీకి వెళ్లే వందేభారత్ స్లీపర్ రైళు ్ల త్వరలో ప్రారంభంకానున్నాయి. ముంబై-బెంగుళూరు రైలును అక్టోబర్ 31వ తేదీన, వారణాసి-న్యూఢిలీ రైలును నవంబర్ 1వ తేదీన ఆవిష్కరించనున్నారు. అదనపు వేగంతో రాత్రిపూట ఆ రైళ్లు ప్రయాణికులను గమ్యస్థానం చేర్చనున్నాయి. ముంబై -- బెంగుళూరు రైలు సుమారు 1000 కిలోమీటర్ల ప్రయాణాన్ని 15 గంటల 45 నిమిషాల్లో చేరనున్నది. ఇక వారణాసి-ఢిల్లీ రైలు ప్రయాగ్‌రాజ్, కాన్పూర్ మీదుగా ప్రయాణిస్తుంది. ప్రస్తుతం హౌరా-కామాఖ్య మధ్య వందేభారత్ స్లీపర్ రైలు ఉన్న విషయం తెలిసిందే.కొత్తగా ప్రారంభంకానున్న రెండు రైళ్లు వారానికి ఆరు రోజులు నడిచే అవకాశాలు ఉన్నాయి. ముంబై-బెంగుళూరు రైలు సీఎస్ఎంటీ స్టేషన్ నుంచి రాత్రి 8.10 నిమిషాలకు కదులుతుంది. తెల్లవారుజామున ఉదయం 11.55 నిమిషాలకు ఎస్ఎంవీటీ బెంగుళూరు చేరుకుంటుంది. ఇక రిటర్న్ జర్నీలో బెంగుళూరు నుంచి రాత్రి 7.50 నిమిషాలకు బయలుదేరి సీఎస్ఎంటీ 11.55 నిమిషాలకు చేరుకుంటుంది. ఈ రైలు వల్ల సుమారు 6 గంటల 20 నిమిషాల పాటు ప్రయాణ సమయం తగ్గనున్నది.వారణాసి-ఢిల్లీ రైలు వారణాసిలో రాత్రి 8.50 నిమిషాలకు స్టార్ట్ అయి, తెల్లవారుజామున 5.55 నిమిషాలకు ఢిల్లీ చేరుకుంటుంది. రిటర్న్ జర్నీలో ఢిల్లీ నుంచి రాత్రి 9.40 నిమిషాలకు మొదలై,వారణాసికి ఉదయం 6.45కు చేరుకుంటుంది.

అర్నాబ్ తుపాను ఎఫెక్ట్..
పాపికొండలు విహారయాత్రకు బ్రేక్..!



బంగాళాఖాతం లో ఏర్పడిన 'అర్నాబ్ తుపాను తీరంవైపు దూసుకొస్తున్న నేపథ్యంలో పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాపికొండల విహారయాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈరోజు నుంచి గోదావరి నది లో పర్యాటక బోట్ల (శీబతీఱర్ దీశ్వీం) రాకపోకలను పూర్తిగా రద్దుచేస్తూ రంపచోడవరం సబ్-కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.తుపాను ప్రభావంతో గోదావరి పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైనగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.
రాజమండ్రి, భద్రాచలం తదితర ప్రాంతాల నుంచి సర్వీసులు నడిపే సుమారు 16 పర్యాటక బోట్లను నిలిపివేశారు. గతంలో గోదావరికి వచ్చిన భారీ వరదల కారణంగా సుమారు 70 రోజులపాటు నిలిచిపోయిన పాపికొండల యాత్ర, కేవలం రెండు వారాల క్రితమే తిరిగి ప్రారంభమైంది.అప్పుడే పర్యాటకుల రాక కూడా పుంజుకుంటోంది. ఆదివారం ఒక్కరోజే మూడు బోట్లలో దాదాపు 199 మంది పర్యాటకులు పాపికొండల అందాలను వీక్షించారు. ఇంతలోనే తుపాను ముప్పు ముంచుకు రావడంతో యాత్రకు మరోసారి బ్రేక్ పడింది. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గిన తర్వాత, వాతావరణ పరిస్థితులు అనుకూ లంగా మారితేనే బోటింగ్ సేవలను పునరుద్ధరి స్తామని అధికారులు స్పష్టంచేశారు. పర్యాటకులు ప్రస్తుతానికి గోదావరి నదీ ప్రాంతాలకు రావొద్దని సూచించారు.

నేను చచ్చిపోతా.. ఆ తర్వాత నిధులు ఇయ్యండి

కాంగ్రెస్ పార్టీలో ఎప్పటికప్పుడు ధిక్కార స్వరం వినిపించే సొంత పార్టీ ఎమ్మెల్యేలు చాలా మందే ఉన్నారని తెలిసిందే. ఎప్పుడూ ప్రభుత్వంపై తనదైన శైలిలో కౌంటర్లు వేసే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నిధుల విడుదలలో జాప్యం విషయంలో సర్కార్‌పై తనదైన శైలిలో చురకలంటించి రాజకీయ వర్గాల్లో సరికొత్త చర్చకు తెరలేపుతున్నారు.స్థానికంగా జరిగిన ఓ సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. జడ్చర్ల నియోజకవర్గంలో 30 వేల మందితో దీక్షలకు కూర్చుంటా. చచ్చిపోయేంత వరకు కూర్చుంటా.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిధులియ్యాల్సిందే. రోడ్లు కంప్లీట్ చేయాల్సిందే. మనకు రోడ్లు ఇచ్చింది ఎవరు..? నా గురువు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఆయననే అడుగుతున్నా.. అన్నా కొబ్బరికాయకొట్టి పోయినవ్ అని ప్రశ్నించారు.మళ్లీ భట్టి విక్రమార్క పాదయాత్రకు వస్తే జడ్చర్లలో 30-40 వేల మందితో ఆ రోజు నేను సభ చేసిన. భట్టి విక్రమార్కను కూడా అడుతుగున్నా.. నా నియోజకవర్గంలో కొందరిలా మీరు బిల్లులు ఇయ్యండి.. లేకుంటే నేను ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుని.. ఇక చచ్చిపోనన్నా చనిపోతా కానీ నిధులు మాత్రం జడ్చర్లకు ఇయ్యాల్సిందే.. ఒకవేళ అనిరుధ్ రెడ్డి చచ్చిపోతెనే జడ్చర్లకు నీళ్లు ఇస్తామంటే.. నేను అమరణ నిరాహార దీక్షలో నేను చచ్చిపోతా.. ఆ తర్వాత నిధులు ఇయ్యండి.. ఓ నాగర్‌కర్నూల్ ఆర్‌అండ్ బీ కాంట్రాక్టర్ చచ్చిపోతే కోట్ల రూపాయలు ఇచ్చారు. మరి రూ.40 కోట్లు విలువనా..? లేదా నా ప్రాణం విలువనా..? అనేది మా ప్రభుత్వం నిర్ణయించుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్‌లో సొంత పార్టీ ఎమ్మెల్యేల పరిస్థితి ఎలా ఉందో అనిరుధ్ రెడ్డి కామెంట్స్ క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.



ట్రంప్ ఆదేశిస్తే.. 96 గంటల్లోనే ఇరాన్‌పై అటాక్ : అమెరికా దళాలు

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు అందిన 96 గంటల్లోనే ఇరాన్‌పై దాడులుచేసేందుకు పశ్చిమాసి యాలో దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఓ నివేదిక ద్వారా తెలిసింది. పశ్చిమాసియా ప్రాంతంలో సమృద్ధిగా తమ దళాలను మోహరించినట్లు ఇద్దరు అధికారులు సీఎన్ఎన్ మీడియాతో తెలిపారు. ఇరానీ రేడార్లు, మిస్సైల్ లాంచర్లు మాత్రమే కాకుండా ఇతర మౌళికసదు పాయాలను టార్గెట్ చేసేందుకు అమెరికా సంసిద్ధమైనట్లు తెలుస్తోంది. దాడులు ఎప్పుడు చేయాలన్న నిర్ణయం ట్రంప్ చేతుల్లో ఉందని, ఆయన ఆదేశాలను అనుసరించి చర్యలు ఉంటాయని అమెరికా అధికారులు చెప్పారు.
యితే ఈ ఏడాది చివరి లోగా ఎప్పుడైనా ఆ ఆదేశం రావొచ్చు అని అన్నారు. దాదాపు మధ్యంతర ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ ఆదేశాలు అందే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. అయితే అమెరికా మిలిటరీ వ్యూహాలను ఇరానీ దళాలు సలువుగానే అర్థం చేసుకుంటున్నట్లు అమెరికా అధికారులు అంగీకరించారు. కానీ ఈ సారి విస్తృత స్థాయిలో టార్గెట్లను సెట్ చేసినట్లు పెంటగాన్ చెబుతోంది. ఇరానీ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మిలిటరీ సైట్స్, న్యూక్లియర్ ఫెసిలిటీలను టార్గెట్ చేయాలని భావిస్తున్నట్లు యూఎస్ సెంట్రల్ కమాడ్ చెప్పింది.మధ్యంతర ఎన్నికల తర్వాత చేపట్టబోయే వ్యూహాల గురించి ఇంకా ట్రంప్ ఆలోచన చేయలేదని మీడియా సంస్థతో ఆ అధికారులు వెల్లడించారు. వైట్‌హౌజ్ మాత్రం ఈ నివేదికపై స్పందించలేదు.





దుమ్మురేపిన జియో ఐపీవో..

ముగిసిన మెగా పబ్లిక్ ఇష్యూ..

ముంబై, అక్టోబర్ 23 : జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) అదరగొట్టింది. శుక్రవారం ముగిసిన ఈ పబ్లిక్ ఇష్యూతో దేశ, విదేశీ ఐపీవో మార్కెట్లలో పాత రికార్డులు చెరిగిపోతే.. కొత్త రికార్డులు నమోదయ్యాయి. బుధవారం మొదలైన ఈ ఫ్రెష్ ఇష్యూకు అన్ని రకాల మదుపర్ల నుంచి విశేష స్పందన లభించింది మరి.

జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవోలో మదుపర్ల నుంచి షేర్ల డిమాండ్ రూ.7.40 లక్షల కోట్లను దాటిపోయింది. ఇందులో పబ్లిక్ ఐపీవో బిడ్ల విలువ రూ.4.90 లక్షల కోట్లుగా ఉంటే.. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్ల విలువ రూ.2.50 లక్షల కోట్లుగా ఉన్నది. దీంతో భారతీయ క్యాపిటల్ మార్కెట్లలో ఇన్వెస్టర్ డిమాండ్‌కు ఇదో సరికొత్త బెంచ్‌మార్క్‌గా నిలిచింది.

ఈ పబ్లిక్ ఇష్యూ కోసం మొత్తం 1.39 కోట్ల దరఖాస్తులు వచ్చాయి. ప్రపంచ ఐపీవోల్లో ఇదే రికార్డు. అంతేగాక 2024 అక్టోబర్‌లో వచ్చిన భారతీయ ఐపీవో వారీ ఎనర్జీస్ 97.34 లక్షల దరఖాస్తుల రికార్డు చెరిగిపోయింది.

రూ.30,213 కోట్లతో దేశీయ అతిపెద్ద ఐపీవోగా జియో రికార్డు సృష్టించింది. మునుపు ఈ రికార్డు హ్యుందాయ్ మోటర్ ఇండియా (రూ.27,870 కోట్లు) పేరిట ఉండేది. జియో ఐపీవో షేర్ల ధరల శ్రేణి రూ.1,065-1,119.

జియో ప్లాట్‌ఫామ్స్.. క్యాపిటల్ మార్కెట్లలోకి దాదాపు రూ.10.30 లక్షల కోట్ల (109 బిలియన్ డాలర్లు) విలువతో ప్రవేశిస్తున్నది. ఫలితంగా భారత్‌లో ఓ ఐపీవోను ప్రారంభించిన అత్యంత విలువైన కంపెనీగా నిలిచింది. అంతేగాక దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన టాప్-5 విలువైన కంపెనీల్లో కూడా ఒకటిగా జియో ఉంటుందన్న అంచనాలున్నాయి.

ఈ ఐపీవోలో మొత్తం 27 కోట్ల షేర్లు జారీ అయితే 655.68 కోట్ల షేర్లకు డిమాండ్ వచ్చింది.

ఇన్ఫీ లాభం 7,823 కోట్లు



న్యూఢిల్లీ, అక్టోబర్ 23 : దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.7,823 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.7,364 కోట్ల లాభంతో పోలిస్తే 6.2 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షాకాలంలో కంపెనీ ఆదాయం రూ.44,490 కోట్ల నుంచి 10.2 శాతం వృద్ధితో రూ.49,244 కోట్లకు చేరుకున్నట్టు ప్రకటించింది. మరోవైపు, మరోసారి గైడెన్స్‌ను నిరాశపరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికా ఆదాయంలో 1-2 శాతం వరకు మాత్రమే వృద్ధి నమోదయ్యే అవకాశాలున్నాయని అవుట్‌లుక్‌లో పేర్కొంది.

గతంలో అంచనావేసిన 1.5 శాతం నుంచి 3 శాతం కంటే ఇది తక్కువ. అంతర్జాతీయ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు విచక్షణతో చేసే ఖర్చులు తక్కువగా ఉండటం వల్లనే ఆదాయ అంచనాల్లో కోత పెట్టినట్టు కంపెనీ సీఈవో, ఎండీ సలీల్ పరేఖ్ తెలిపారు.

వ్యాయామం చేస్తున్నారా..

పొటాషియం ఉండే వీటిని తింటే మేలు..



శారీరక దృఢత్వాన్ని పెంచుకోవడానికి, ఎక్కువసేపు వ్యాయామం చేసే సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఎంతో అవసరం. అయితే, వ్యాయామం చేయడం ఒక్కటే సరిపోదు. కండరాల పనితీరును మెరుగుపరచడం, శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడడం, శారీరక శ్రమ తర్వాత శరీరం కోలుకోవడంలో ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారు తమ ఆహారంలో తగినంత పొటాషియం ఉండేలా చూసుకోవాలి. పొటాషియం శరీరానికి అవసరమైన ముఖ్యమైన ఖనిజం. ఇది ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తూ కండరాలు సంకోచించడానికి, నరాల ద్వారా సంకేతాలు ప్రసారం కావడానికి, శరీరంలో ద్రవాల సమతుల్యతను నిర్వహించడానికి సహాయపడుతుంది. వ్యాయామం చేస్తున్నప్పుడు కండరాలు సక్రమంగా పనిచేయడానికి శరీరంలోని ఎలక్ట్రోలైట్లు సమతుల్యంగా ఉండాలి. ఈ ప్రక్రియలో పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది.

సమతుల్య ఆహారం ముఖ్యం..

చెమట ద్వారా కొంత పొటాషియం శరీరం నుంచి బయటకు వెళ్తుంది. అయితే, ఎంత పరిమాణంలో కోల్పోతామన్నది వ్యాయామ తీవ్రత, దాని వ్యవధి, వాతావరణ ఉష్ణోగ్రత, వ్యక్తిగతంగా చెమట పట్టే తీరుపై ఆధారపడి ఉంటుంది. చాలామందికి పొటాషియం సమృద్ధిగా ఉండే ఆహారాలను సమతుల్య ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రోజువారీ అవసరాలను తీర్చుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా పోషకాహార అనుబంధాలను తీసుకోవాల్సిన అవసరం సాధారణంగా ఉండదు. నరాలు, కండరాల మధ్య సమాచార ప్రసారానికి అవసరమైన విద్యుత్ సంకేతాలను నిర్వహించడంలో పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా సోడియం వంటి ఇతర ఎలక్ట్రోలైట్లతో కలిసి కణాల పొరల మీదుగా విద్యుత్ ఆవేశాల కదలికను నియంత్రిస్తుంది. కండరాలు సాధారణంగా సంకోచించడం, తిరిగి విశ్రాంతి స్థితికి రావడం వంటి ప్రక్రియలకు ఇది అవసరం.

పొటాషియం ఎందుకు అవసరం..బరువులు ఎత్తడం, పరుగెత్తడం, సైక్లింగ్ చేయడం లేదా శరీర బరువుతో వ్యాయామాలు చేయడం వంటి కార్యకలాపాల్లో కండరాలు పదేపదే సంకోచించి శక్తిని ఉత్పత్తి చేస్తాయి. కణాల్లో ద్రవాల సమతుల్యతను కాపాడడంతోపాటు నరాల సాధారణ పనితీరుకు కూడా పొటాషియం తోడ్పడుతుంది. ఆహారం ద్వారా తగినంత పొటాషియం అందకపోతే కండరాల పనితీరు ప్రభావితమవుతుంది. రక్తంలో పొటాషియం స్థాయిలు గణనీయంగా తగ్గితే ఆ పరిస్థితిని హైపోకలేమియా అంటారు. దీనివల్ల కండరాల బలహీనత, కండరాల తిమ్మిర్లు ఏర్పడతాయి. తీవ్రమైన సందర్భాల్లో గుండె స్పందనలో ప్రమాదకరమైన అసమతుల్యత కూడా సంభవిస్తుంది. అయితే, కండరాల తిమ్మిర్లు వస్తున్నాయంటే పొటాషియం లోపం ఉందని నిర్ధారించలేం. కండరాల అలసట సహా అనేక కారణాల వల్ల కూడా తిమ్మిర్లు వస్తాయి. అందువల్ల పొటాషియం తీసుకోవడం పెంచినంత మాత్రాన తిమ్మిర్లు తప్పనిసరిగా తగ్గుతాయని చెప్పలేం.

ప్రత్యేక శ్రద్ధ అవసరం..శారీరక శ్రమ చేస్తున్నప్పుడు కండరాలు సంకోచించే ప్రక్రియలో భాగంగా పొటాషియం కండరాల కణాల నుంచి రక్తప్రవాహంలోకి కదులుతుంది. చెమట ద్వారా కూడా కొంత పొటాషియం బయటకు వెళ్తుంది. అయితే, చెమట పట్టే పరిమాణం, అందులో ఉండే పొటాషియం స్థాయిలను బట్టి ఈ నష్టం మారుతుంది. మూత్రపిండాలు, ఇతర శారీరక నియంత్రణ వ్యవస్థలు సాధారణంగా శరీరంలోని పొటాషియం స్థాయిలను సమతుల్యంగా ఉంచేందుకు పనిచేస్తాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పొటాషియాన్ని అందించవచ్చు. సాధారణంగా తక్కువ లేదా మధ్యస్థ తీవ్రతతో వ్యాయామం చేసే వారికి సాధారణ భోజనం, తగినంత నీరు తీసుకోవడం ద్వారా శరీరం కోలుకోవడానికి అవసరమైన పోషకాలు అందుతాయి. అయితే, ఎక్కువసేపు తీవ్రమైన వ్యాయామం చేసేవారు, వేడి వాతావరణంలో శిక్షణ పొందేవారు, అధికంగా చెమట పట్టేవారు ద్రవాలు, ఎలక్ట్రోలైట్ల అవసరంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

రోజూ కాఫీ తాగుతున్నారా?

ఈ 5 ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి!



పపంచవ్యాప్తంగా ఉదయం నిద్రలేవగానే చాలామంది ఇష్టంగా తాగే పానీయం కాఫీ. అయితే, కాఫీ కేవలం నిద్రమత్తును తగ్గించి ఉత్సాహాన్ని ఇచ్చే పానీయం మాత్రమే కాదు. ఇందులో ఉండే జీవసంబంధ క్రియాశీల సమ్మేళనాలు పలు తీవ్రమైన ఆరోగ్య సమస్యల ముప్పును తగ్గించడంలో సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు, కెఫీన్, ప్రయోజనకరమైన వృక్ష సమ్మేళనాలు కాఫీలో అధికంగా ఉండడం వల్ల పరిమిత మోతాదులో కాఫీ తాగడం కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. హైదరాబాద్‌కు చెందిన క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ అర్జున్ శంకరన్ తాను ప్రతిరోజూ కాఫీ తాగుతానని ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో వెల్లడించారు. తాను క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణుడినని, ప్రతిరోజూ కాఫీ తాగుతానని, ఎక్కువ కాలం జీవించడానికి కాఫీ ఉపయోగపడుతుందని పెద్ద ఎత్తున నిర్వహించిన అధ్యయనాలు సూచిస్తున్నాయని తెలిపారు. కాఫీ వల్ల కలిగే ఐదు ప్రయోజనాలు, అలాగే ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలా తాగకూడదో తెలుసుకోండి.. అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

కాలేయ వ్యాధుల ముప్పును తగ్గించే అవకాశం..

క్రమం తప్పకుండా కాఫీ తాగేవారిలో ఫ్యాటీ లివర్ వ్యాధి, లివర్ సిరోసిస్ వంటి సమస్యల ముప్పు తక్కువగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. శరీరంలో దీర్ఘకాలిక వాపును తగ్గించడం, కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని నియంత్రించడంలో కాఫీ సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాలేయ వ్యాధుల కారణంగా మరణించే ముప్పు 49 శాతం తక్కువగా ఉంటుందని డాక్టర్ శంకరన్ తన పోస్టులో పేర్కొన్నారు. అలాగే కాఫీలో ఉండే పాలీఫీనాల్స్ అనే సమ్మేళనాలు ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా రెండో రకం మధుమేహం వచ్చే ప్రమాదాన్ని కాఫీ తగ్గిస్తుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.రోజుకు ఒక కప్పు కాఫీ తాగితే రెండో రకం మధుమేహం వచ్చే ముప్పు 8 శాతం, రెండు కప్పులు తాగితే 15 శాతం, మూడు కప్పులు తాగితే 21 శాతం తగ్గుతుందని డాక్టర్ శంకరన్ పేర్కొన్నారు. అయితే, కాఫీలో చక్కెర కలపడం వల్ల లభించే ప్రయోజనం సగానికి తగ్గుతాయని ఆయన హెచ్చరించారు. ఈ గణాంకాలు అధ్యయనాల్లో గుర్తించిన సంబంధాలను సూచిస్తాయి. ప్రతి ఒక్కరికీ ఇదే స్థాయిలో ప్రయోజనం కలుగుతుందని భావించకూడదు

కాఫీ తాగే మహిళల్లో గర్భాశయ అంతర్గర్భ పొరకు వచ్చే క్యాన్సర్ (ఎండోమెట్రియల్ క్యాన్సర్) ప్రమాదం తక్కువగా ఉంటుందని పరిశోధనలు వెల్లడించాయి. కాఫీలోని యాంటీ ఆక్సిడెంట్లు కణాలను డీఎన్ఏ నష్టం నుంచి రక్షించడంలో సహాయపడతాయి. అలాగే శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ జీవక్రియపై కాఫీ ప్రభావం చూపడం ద్వారా రక్తంలో స్వేచ్ఛగా ప్రసరించే ఈస్ట్రోజెన్ స్థాయిలను తగ్గిస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు. కాఫీ తాగని వారితో పోలిస్తే, మితంగా లేదా అధికంగా కాఫీ తాగే మహిళల్లో ఎండోమెట్రియల్ క్యాన్సర్ ముప్పు 20 నుంచి 29 శాతం తక్కువగా ఉంటుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

వ్యాయామం చేస్తే రొమ్ము క్యాన్సర్ ముప్పు తగ్గుతుందా?



చాలామంది మహిళలు బిజీ జీవితంలో వ్యాయామానికి ముందుగా ప్రాధాన్యం తగ్గిస్తుంటారు. కార్యాలయ పనులు, ఇంటి బాధ్యతలు, కుటుంబ సభ్యుల సంరక్షణ వంటి పనుల మధ్య ఉదయం నడకకు వెళ్లడం కూడా వాయిదా పడుతుంది. ఒకరోజు వ్యాయామం మానేస్తే, అది కొన్నిరోజుల పాటు కొనసాగుతుంది. ఇలా క్రమంగా శారీరక శ్రమకు దూరమవుతుంటారు. అయితే, ఇలా నిరంతరం వ్యాయామం చేయకపోవడం దీర్ఘకాలంలో రొమ్ముల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందా? ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ ముప్పుతో దీనికి సంబంధం ఉంటుందా? ఈ విషయాలను నిపుణులు వివరించారు.

రోజుకు ఎంతసేపు వ్యాయామం చేయాలి?

పరిశోధనల ప్రకారం, శారీరకంగా చురుకుగా ఉండే మహిళల్లో వ్యాయామం చేయని వారితో పోలిస్తే రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉండే అవకాశం ఉంది. అయితే, వ్యాయామం చేస్తే క్యాన్సర్ రాదని హామీ ఇవ్వలేం. అయినప్పటికీ, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మహిళలు తమ జీవనశైలిలో మార్చుకోగలిగే ముఖ్యమైన అంశాల్లో వ్యాయామం ఒకటి.

రోజుకు ఎంతసేపు వ్యాయామం చేయాలి?

అది రొమ్ము క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో ఎలా తోడ్పడుతుంది? అనే విషయాలు తెలుసుకోవడం ముఖ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసుల ప్రకారం, పెద్దలు వారానికి 150 నుంచి 300 నిమిషాల పాటు మధ్యస్థ తీవ్రత కలిగిన ఏరోబిక్ వ్యాయామం చేయాలి. లేదా 75 నుంచి చేయాలి. వీటితో పాటు వారంలో కనీసం రెండు రోజులైనా కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయాలని సూచిస్తోంది.

సినిమా న్యూస్

విజయ్‌ను 100 కాదు.. 1000 సార్లు ప్రపోజ్ చేస్తా..

నటి రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ గురించి సోషల్ మీడియాలో ఇటీవల జరుగుతున్న చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా వీరిద్దరూ కలిసి పాల్గొన్న 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో రష్మిక చేసిన వ్యాఖ్యలు నెట్టింట చర్చకు దారితీశాయి. విజయ్‌ను పెళ్లి చేసుకోవడానికి తాను అతడికి వందసార్లు ప్రపోజ్ చేసినట్లు ఆమె సరదాగా చెప్పడంతో కొందరు నెటిజన్లు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో రష్మిక సోషల్ మీడియాలో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టి తన అభిప్రాయాలను వెల్లడించారు. తమ బంధం గురించి అసలు విషయం ఏమిటో వివరించే ప్రయత్నం చేశారు.తన గురించి, విజయ్ గురించి ఇంటర్నెట్‌లో జరుగుతున్న చర్చపై రష్మిక స్పందించారు. సాధారణంగా ఇలాంటి విషయాలపై తాను స్పందించనని, ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉంటుందని పేర్కొన్నారు. ఇతరుల అభిప్రాయాలను చదివి, విషయాలను మరో కోణంలో అర్థం చేసుకోవడానికి కూడా ప్రయత్నిస్తానని తెలిపారు. అయితే తమ ఇంటర్వ్యూపై ప్రస్తుతం జరుగుతున్న చర్చ అభిప్రాయాల వ్యక్తీకరణలా కాకుండా, కోపాన్ని వెళ్లగక్కడానికి ఒకరిని లక్ష్యంగా చేసుకున్నట్లుగా అనిపిస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అసలు విషయం పక్కదారి పట్టిందని, తమ మాటలను కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. విజయ్‌కు వందసార్లు ప్రపోజ్ చేశానన్న వ్యాఖ్యపై వస్తున్న విమర్శలకు రష్మిక తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తీసుకున్నామన్నది ముఖ్యమైన విషయం కాదని స్పష్టం చేశారు.



నా బ్రెయిన్ వాడలేదు..

సీత పాత్రపై సాయిపల్లవి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

డ్యాన్సర్‌గా, నటిగా తమిళం, మలయాళంతోపాటు తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది సాయిపల్లవి. డైరెక్టర్ ఇచ్చిన పాత్రకు ప్రాణం పోయాలంటే సాయిపల్లవి తర్వాతే ఎవరైనా అని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న సినిమాలు చేసే సాయిపల్లవి ప్రస్తుతం బాలీవుడ్ మాగ్నమ్ ఓపస్ ప్రాజెక్టు రామాయణలో సీతగా నటిస్తుందని తెలిసిందే.దర్శకుడు ఇచ్చిన ఏ రోల్ అయినా సరే తన మార్క్ యాక్టింగ్ ఉండేలా చూసుకుంటుంది సాయిపల్లవి. ఈ బ్యూటీ బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న కౌన్ బనేగా కరోర్‌పతి షోలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. తాను రెగ్యులర్‌గా పోషించే పాత్రల కంటే భిన్నమైన వ్యక్తిత్వం ఉన్న సీత పాత్రను పోషించే అవకాశం రావడం గొప్ప బాధ్యత అని చెప్పింది సాయిపల్లవి.

'నేను పోషించిన ప్రతీ పాత్రకు నా వెర్షన్‌తోపాటు ఇన్‌పుట్స్ ఇచ్చేదాన్ని. కానీ సీత పాత్ర పోషిస్తున్న సమయంలో అంతటి పవిత్రమైన వ్యక్తిత్వం కలిగిన పాత్ర నుంచి నేనేం పొందగలనో అనే దాని గురించి మాత్రమే ఆలోచించాను. నేను నా బుర్రను (మెదడు) అస్సలు ఉపయోగించలేదు. నేను కేవలం సీతమ్మ ఆశీర్వాదాలు తీసుకొని ఆమె పాత్రను ఆకళింపు చేసుకున్నా'నంటూ చెప్పుకొచ్చింది. కౌన్ బనేగా కరోర్‌పతి షోలో సాయిపల్లవి చేసిన ఈ కామెంట్స్ సీతాదేవి పట్ల ఆమెకున్న గౌరవాన్ని చెప్పకనే చెబుతూనే.. మరోవైపు బిగ్ బీని ఇంప్రెస్ చేశాయి.



బ్లాస్ట్ సినిమాతో ఎలాంటి కనెక్షన్ లేదు..



యాక్షన్ హీరో అర్జున్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం బ్లాస్ట్ . తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ హీరోగా నటిస్తోన్న మూవీ ఆదర్శకుటుంబం. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే బ్లాస్ట్, ఆదర్శకుటుంబం ఒకే పంథాలో సాగుతాయని.. రెండు సినిమాల స్టోరీలైన్ ఒకటే అంటూ కొన్నాళ్లుగా నెట్టింట పుకార్లు రౌండప్ చేస్తున్నాయి.

గాసిప్స్‌పై ఆదర్శకుటుంబం హీరోయిన్ శ్రీనిధి శెట్టి క్లారిటీ ఇచ్చింది. 'నేను బ్లాస్ట్ సినిమా చూశాను. ఆదర్శకుటుంబం, బ్లాస్ట్ చిత్రానికి ఎలాంటి కనెక్షన్ ఉండదు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ ఒకేలా ఉన్నాయని అనిపించడం సాధారణంగా జరిగేదేనంటూ' చెప్పుకొచ్చింది. శ్రీనిధి శెట్టి కామెంట్స్‌తో పుకార్లకు పుల్‌స్టాప్ పడింది.

ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. దేవ్‌యానీ శర్మ, యువినా పార్థవి, నివేదా పేతురాజ్, నారా రోహిత్, పూజిత పొన్నాడ, రావు రమేశ్, రాజా ప్రజ్వల్, బ్రహ్మాజీ, రఘుబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 30న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



ఈ వారం ఓటీటీలోకి కొత్త సినిమాలు, వెబ్‌సిరీస్‌లు.. 'తెల్లకాగితం' నుంచి 'ఎస్సై యుగంధర్' వరకు ఫుల్ లిస్ట్ ఇదే..!

సినిమా అభిమానులకు ఈ వారం థియేటర్లతో పాటు ఓటీటీల్లోనూ వినోదం అందనుంది. అక్టోబర్ చివరి వారంలో వెంకటేశ్--త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆదర్శ కుటుంబం'తో పాటు విశ్వక్ సేన్ 'కల్ట్', 'కిల్లర్', 'చంద్రయాన్' వంటి సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీల్లో ప్రేమకథలు, హారర్, క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్లతో పాటు పలు వెబ్‌సిరీస్‌లు స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతున్నాయి. అక్టోబర్ 26 నుంచి 30 వరకు ఏయే సినిమాలు, సిరీస్‌లు ఏయే వేదికల్లో అందుబాటులోకి రానున్నాయో తెలుసుకుందాం.

ఈ వారం ప్రత్యేకంగా రానున్న తెలుగు సినిమాలు

1. తెల్లకాగితం

'కోర్ట్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న హర్ష్ రోషన్, నక్షత్ర ప్రధాన పాత్రల్లో నటించిన ప్రేమకథా చిత్రం 'తెల్లకాగితం'. రమేష్ బండ్రెడ్డి దర్శకత్వం వహించిన ఈ సినిమా థియేటర్లలో మిశ్రమ స్పందనను సొంతం చేసుకుంది. ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈటీవీ విన్‌లో అక్టోబర్ 29 నుండి ఈ మూవీ స్ట్రీమ్ కానుంది.

2. ఎస్సై యుగంధర్

యువ కథానాయకుడు ఆది సాయికుమార్ నటించిన క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ఎస్సై యుగంధర్'. రాఘవేంద్ర కటారి దర్శకత్వం వహించిన ఈ చిత్రం పోలీసు విచారణ, నేరాల చుట్టూ సాగే కథాంశంతో రూపొందింది. నెట్‌ఫ్లిక్స్ లో అక్టోబర్ 30 నుండి స్ట్రీమ్ కానుంది.

3. ఇమ్మోర్టల్

సంగీత దర్శకుడు, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్, కయాదు లోహర్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ హారర్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్'. ప్రేమ, భయం, ఉత్కంఠ కలగలిసిన ఈ చిత్రం పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. సోనీ లివ్‌లో అక్టోబర్ 30 నుండి తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషలలో స్ట్రీమ్ కానుంది.

విశ్వక్ సేన్ ఫ్యాన్స్ మీట్‌లో గందరగోళం.. అభిమానులకు



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటిస్తున్న తాజా చిత్రం 'కల్ట్' విడుదలకు ముందే వార్తల్లో నిలుస్తోంది. అయితే ఈసారి సినిమా కారణంగా కాకుండా, అభిమానుల కోసం ఏర్పాటు చేసిన ఫ్యాన్స్ మీట్ అర్ధాంతరంగా రద్దు కావడంతో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లోని సారథి స్టూడియోలో ఆదివారం విశ్వక్ సేన్‌తో ఫొటోలు దిగేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంచనాలకు మించి అభిమానులు తరలిరావడంతో అక్కడ ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఏర్పడటంతో నిర్వాహకులు ఫ్యాన్స్ మీట్‌ను మధ్యలోనే నిలిపివేశారు.విశ్వక్ సేన్‌ను నేరుగా కలుసుకుని ఫొటోలు దిగాలనే ఉత్సాహంతో తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు సారథి స్టూడియోకు చేరుకున్నారు. అయితే వచ్చిన జనసందోహానికి తగిన స్థాయిలో ఏర్పాట్లు లేకపోవడంతో ప్రాంగణంలో రద్దీ పెరిగింది. తోపులాట చోటుచేసుకోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. తొక్కిసలాట జరిగే ప్రమాదాన్ని గుర్తించిన నిర్వాహకులు కార్యక్రమాన్ని అర్ధాంతరంగా రద్దు చేసారు. ఎంతో ఆశతో వచ్చిన అభిమానులు తమ అభిమాన హీరోతో ఫొటో దిగే అవకాశం దక్కకపోవడంతో నిరాశకు గురయ్యారు. కొందరు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్కడ ఏర్పాటు చేసిన ప్రచార ప్లెక్సీలు, బ్యానర్లను తొలగించి నిరసన తెలిపారు. ఈ ఘటనతో 'కల్ట్' చిత్ర బృందం నిర్వహణపై విమర్శలు మొదలయ్యాయి. .ద్వారా క్షమాపణలు చెప్పారు. అభిమానుల నుంచి వచ్చిన ప్రేమాభిమానాలు తమ అంచనాలకు మించి ఉన్నాయని, అందరినీ కలవాలని తాను ఎంతో కోరుకున్నప్పటికీ తగిన ఏర్పాట్లు లేక ప్రతి ఒక్కరితో ఫొటోలు దిగడం సాధ్యం కాలేదని పేర్కొన్నారు.